జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి

జోగులాంబ నారాయణపేట

ఆదివారం 21 సెప్టెంబర్ 2025 పేజీలు : 10



# డాక్టర్ కావాలనే కళ నెరవేరుతోంది

చిన్ననాటి నుంచి డాక్టర్ కావాలనే కళ ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం కానుందని తెలంగాణ రాష్ట్ర మెడికల్ కాలేజ్ వికారాబాద్ లో ఏ కేటగిరి సీటు సాధించిన ప్రియా ఏంజెల్ సంతోషం వ్యక్తం చేస్తుంది. నీట్ పరీక్ష కోసం కష్టపడి, చదివిన కష్టానికి ఫలితం దక్కిందని అన్నారు. కల్వకుర్తి మైనారిటి రెసిడెన్షియల్ స్కూల్, కాలేజ్ విద్యార్థిని గవర్నమెంటు మెడికల్ సీటు వచ్చిందని చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన ప్రియా ఏంజెల్ అరుదైన విజయం సాధించటం పట్ల గద్వాల్ అడిషనల్ కలెక్టర్ వి లక్ష్మీనారాయణతో పాటు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. కల్వకుర్తి మైనారిటి రెసిడెన్షియల్ స్కూల్ , కాలేజ్‌లో విద్యనభ్యసించిన ఆమె, జాతీయస్థాయి నీట్ పరీక్షలో ప్రతిభ కనబర్చి ఎంబిబిఎస్ గవర్నమెంట్ సీటు సాధించింది.

# ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.సదస్సు కు ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి డి.రామాకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదువుకొని జీవితంలో ఉన్నతశిఖరాలు అధిరోహించాలని అన్నారు అదేవిధంగా విద్యార్థి, విద్యార్థినీలకు బాల్యవివాహాలు వాటివల్ల జరిగే పరిణామాలను వివరిస్తూ బాల్యవివాహాలు అనేవి అనేవి జరగడానికి ముఖ్య కారణం నిరక్షరాస్యత



# జూరాలకు 2.36 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

## ప్రాజెక్టు 27 క్రస్టు గేట్ల ఎత్తివేత

## 2.15 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు

**ధరూరు/ఆత్మకూరు**

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువ నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో భారీగా పెరిగినట్లు పీజేపీ అధికారులు తెలిపారు. గురువారం ప్రాజెక్టుకు 1.88 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా... శనివారం రాత్రి 8 గంటల వరకు 2.36 లక్షల క్యూసెక్కులకు పెరిగినట్లు అధికారులు వెల్లడించారు. దీంతో ప్రాజెక్టు 27 క్రస్టు గేట్లు ఎత్తి 1.83 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. విద్యుదుద్పత్తికి 29,540 క్యూసెక్కులు, నెట్టెంపాడుకు 750 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 66 క్యూసెక్కులు, భీమా లిఫ్టు%-%1కు 650 క్యూసెక్కులు, ఎడమ కాల్వకు 1,030 క్యూసెక్కులు, కుడి కాల్వకు 540 క్యూసెక్కులు, భీమా లిఫ్టు%-%2కు 750 క్యూసెక్కులు కలిపి ప్రాజెక్టు నుంచి మొత్తం 2.15 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం 7.933 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

**సుంకేసులకు 20 వేల క్యూసెక్కులు**

సుంకేసుల డ్యాంకు ఎగువ నుంచి శుక్రవారం 20,250 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా.. మూడు గేట్లు ఒక మీటర్ మేర తెరిచి 15,602 క్యూ సెక్కుల నీటిని దిగువకు, కేసీ కెనాల్ 2,445 క్యూసెక్కులు వదిలినట్లు జేఈ మహేంద్ర తెలిపారు.

# డాక్టర్ కావాలనే కళ నెరవేరుతోంది

ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు

ప్రియా ఏంజెల్ కు అభినందనల వెల్లువ

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 20 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** చిన్ననాటి నుంచి డాక్టర్ కావాలనే కళ ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం కానుందని తెలంగాణ రాష్ట్ర మెడికల్ కాలేజ్ వికారాబాద్ లో ఏ కేటగిరి సీటు సాధించిన ప్రియా ఏంజెల్ సంతోషం వ్యక్తం చేస్తుంది. నీట్ పరీక్ష కోసం కష్టపడి, చదివిన కష్టానికి ఫలితం దక్కిందని అన్నారు. కల్వకుర్తి మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, కాలేజ్ విద్యార్థిని గవర్నమెంటు మెడికల్ సీటు వచ్చిందని చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన ప్రియా ఏంజెల్ అరుదైన విజయం సాధించటం పట్ల గద్వాల్ అడిషనల్ కలెక్టర్ వి లక్ష్మీనారాయణ తో పాటు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. కల్వకుర్తి మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ , కాలేజ్‌లో విద్యనభ్యసించిన ఆమె, జాతీయస్థాయి నీట్ పరీక్షలో ప్రతిభ కనబర్చి ఎంబిబిఎస్ గవర్నమెంట్ సీటు సాధించింది. కుటుంబ సభ్యుల ప్రోత్సాహమే విజయానికి బాట పడిందని ఆమె తెలిపారు.ప్రియా ఏంజెల్ తండ్రి శామ్యూల్ సుందర్ చారి (జర్నలిస్ట్), తల్లి పార్వతి ప్రసన్న చిన్ననాటి నుంచే వైద్యురాలిగా మారి పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో చదువుకున్న ప్రియకు తల్లిదండ్రుల ప్రోత్సాహం, మార్గనిర్దేశం ప్రధానంగా బలమయ్యాయి.

**ప్రియా ఏంజెల్ సంకల్పం**

“నా కల వైద్యరంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి, పేదలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించడం. నా విజయానికి కారణమైన నా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్కూల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు” అని ప్రియా ఏంజెల్ భావోద్వేగంతో తెలిపారు. **అభినందనలు వెల్లువ..** ప్రియా ఏంజెల్ సాధించిన



విజయంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహవిద్యార్థులు, ప్రజా ప్రతినిదులు నాయకులు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.“ప్రియా మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తు అందరూ అభినందనలు తెలిపారు.

**విజయ రహస్యం ప్రియా ఏంజెల్**

చిన్ననాటి నుంచే వైద్యురాలిగా మారాలి అన్న సంకల్పం తల్లిదండ్రుల నిరంతర ప్రోత్సాహం, మార్గనిర్దేశం,కల్వకుర్తి మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ , కాలేజ్లో బలమైన విద్యా పునాది పడింది. క్రమశిక్షణ, కష్టపడి చదవడం, సమయపాలన గురువుల మార్గదర్శకత్వం, ఆత్మవిశ్వాసం విజయానికి మూలాలు,1 5వ ఎస్టీ మేరీస్, 6 నుంచి 12 వరకు మైనారిటీ రెసిడెన్షియల్ కల్వకుర్తిలో విద్యాభ్యాసం చేశారు అదేవిదంగా జహీరాబాద్ లో నీ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఇంటర్ చదివింది, 2025 నీట్ ఫలితాల్లో 235043 ఆల్ ఇండియా ర్యాంకు వచ్చింది.

# ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

-జిల్లా న్యాయమూర్తి డి.రామాకాంత్

**నాగర్ కర్నూల్ (టౌన్) 20 సెప్టెంబర్(ప్రజా జ్యోతి** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.సదస్సు కు ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయ మూర్తి డి.రామాకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదువుకొని జీవితంలో ఉన్నతశిఖరాలు అధిరోహించాలని అన్నారు అదేవిధంగా విద్యార్థి, విద్యార్థినీలకు బాల్యవివాహాలు వాటివల్ల జరిగే పరిణామాలను వివరిస్తూ బాల్యవివాహాలు అనేవి అనేవి జరగడానికి ముఖ్య కారణం నిరక్షరాస్యత అని, అందువల్ల ప్రతి ఒక్కరు చదువుకొని బాల్య వివాహాలను అరికట్టవచ్చని అన్నారు.అదేవిధంగా సోషల్మీడియావల్ల జరిగే లాభనష్టాలను వివరిస్తూ సోషల్ మీడియా పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాను మంచి విషయాల కొరకు మాత్రమే వాడాలని, సోషల్ మీడియాతో కొత్త విషయాలను నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.సోషల్ మీడియాను తప్పుగా ఉపయోగిస్తే దాని వల్ల ఎన్నో అనర్థాలు జరిగే అవకాశముందన్నారు.అనంతరం లీగల్ సర్వీసెస్ అథారిటీ నసీమ్ సుల్తాన మాట్లాడుతూ విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానికి అనుగుణంగా కష్టపడి చదువుకోవాలని,అబ్దుల్ కలాం చెప్పిన విధంగా కలలు కనాలని వాటిని నిజజీవితంలో సాకారం చేసుకోవాలని,ప్రతి ఒక్కరు తమ కలలు నెరవేరేలా కష్టపడి చదువుకోవాలన్నాను.నాగర్ కర్నూల్, తెల్కపల్లి, తిమ్మాజిపేట, తాడూర్, బిజినాపల్లి మండలాల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నెల 9న,54 పాఠశాలల్లోని సుమారు 6000 విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన,ఉపన్యాస పోటీలలో మండలస్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థి, విద్యార్థినీలకు వ్యాసరచనలో మొదటి, రెండవ,మూడవ బహుమతి,ఉపన్యాస మొదటి రెండవ,మూడవ



బహుమతులను చైల్డ్ వెల్ఫేర్ శాఖ సహకారంతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతులమీదుగా విద్యార్థులకు బహుమతులను



ప్రధానం చేసారు. డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ తరపున చిన్నారులకు ధ్రువపత్రాలను అందించి, అనంతరం చైల్డ్ వెల్ఫేర్ శాఖ గోడ పత్రికను ఆవిష్కరించి వృద్ధులకు,వికలాంగులకు వీల్ చైర్ లను బార్ అసోసియేషన్ సహకారంతో ఆర్టీసీ అధికారులకు జిల్లా జడ్జి చేతులమీదుగా వీల్ చైర్ను అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వెంకటరామ్,అడిషనల్ కలెక్టర్ అమరేంద్ర,వెల్ఫేర్ అధికారి రాజేశ్వరి, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ లక్ష్మణరావు తో పాటు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రమాకాంత్, సెక్రెటరీ మధుసూదన్ రావు,జె జె బి మెంబర్ గిరిజా ప్రతి,సీ. డబ్ల్యూ, సిమెంబర్ ప్రసన్న,షి-టీం అధికారులు,ఎంఈఓ లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత మొక్కలు నాటండి

**తల్లిలాగా కాపాడండి**

**జగిత్యాల డి. ఎఫ్. వో రవి ప్రసాద్**

**జగిత్యాల, సెప్టెంబర్ 20:** పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని మొక్కలను నాటడమే కాకుండా కన్న తల్లిలా కాపాడుకోవాలని జగిత్యాల జిల్లా అటవీ శాఖ అధికారి రవి ప్రసాద్ అన్నారు. శనివారం కల్లెడ జిల్లా పరిషత్ హైస్కూల్లో కేంద్ర ప్రభుత్వ పథకం ఏక్ పేడ్ అప్నే మాకే నాంపే లో భాగంగా వంద మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికియ్ ముఖ్య అతిథిగా హాజరైన డి. ఎఫ్. వో మాట్లాడారు. పర్యావరణ అసమతుల్యతతో మానవాలికి ముప్పు తొలిగిపోలేదన్నారు. ఓజోన్ పోర పై కార్బన్ మోనాకసైడ్ ప్రభావం ఇంకా పడుతూనే ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణ తమందరి బాధ్యత గా భావించి విరివిగా మొక్కలను నాటి వాటిని సంరక్షించుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ లో భాగంగా అప్నే మాకే నాంపే ఏక్ పేడ్ అనే అద్భుత పథకాన్ని తెచ్చిందన్నారు. తల్లిని ఎంతగా ప్రేమిస్తామో అదే తరహాలో నాటిన మొక్కను ప్రేమిస్తూ పెంచి పెద్దగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపివో, స్పెషల్ ఆఫీసర్ రవిబాబు, ఆ పాఠశాల హెచ్. ఎం. స్వరూపారాణి, ఉపాధ్యాయులు రమేష్, తోపాటు పలువురు టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

**ఐసీడిఎస్ సూపర్ వైజర్ కవితారాణి**

**జగిత్యాల :** గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సూపర్ వైజర్ కే. కవితా రాణి సూచించారు. జాతీయ పోషణ మాసం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని చిలుకవాడ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులతో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ కవిత రాణి మాట్లాడుతూ రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, సీజనల్ పండ్లు తీసుకోవాలన్నారు.ప్రతి రోజు భోజనంలోఒక పూటచిరు ధాన్యాలతో కూడిన భోజనం ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. అభా కార్డు, అపార్ కార్డు జనరేట్ చేసి వాటి ప్రాముఖ్యత గురించి కవితరాణి వివరించారు.ఏఎన్ఎం మాదేశి శిరీషా మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల వ్యాధులు రాకుండా నివారించవచ్చాన్నారు. రక్త హీనత వల్ల జరిగే నష్టాల గురించి ఆమె వివరించారు.కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సావిత్రి, ఆశ కార్యకర్త లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## తై బజార్ వేలం రద్దు చేసిన ఘనత కాంగ్రెస్ దే.

**మాజీ మంత్రి జీవన్ రెడ్డి**

**జగిత్యాల :** రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జగిత్యాల కూరగాయల మార్కెట్లో తై బజార్ వేలంను రద్దు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్ లోని కూరగాయల, మాంసం మార్కెట్ ను శనివారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేద వర్గాలకు చెందిన కూరగాయల వ్యాపారుల ఆర్థిక పరిస్థితిని గమనించి తన హయాంలో విజిటేబుల్ మార్కెట్ తై బజారు వేలంను రద్దు చేసినట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా అయన కూరగాయల విక్రేతలు, రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన వెంటనే సంబంధించిన అధికారులతో మాట్లాడి మార్కెట్ లో కూరగాయలు విక్రేతలకు ఫ్యాన్స్, లైట్లు తదితర సౌకర్యాలు కల్పించాలని సూచించారు.

# పాలమూరు రంగారెడ్డి పై సాంకేతిక అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదు

– వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో బీఆర్ఎస్ నాయకులకు సాంకేతికపరమైన అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి విమర్శించారు. శనివారం హైదరాబాద్ గాంధీ భవన్లో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయిందని 16–9–23 రోజున మోటర్లు ప్రారంభించామని ప్రజలంతా చెంబులు బిందెలు బకెట్లతో ఈ నీటిని తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు చేసుకోవాలని సూచించిన నాయకులు వారి హెలికాప్టర్ హైదరాబాద్ చేరక ముందే మోటర్ బందు పెట్టారని ఆయన అన్నారు. పాలమూరు రంగారెడ్డి నిర్మాణ విషయంలో పలుమార్లు చర్చకు రావాలని సవాలు విసిరిన నేటికి మాజీ మంత్రులు గానీ మాజీ ఎమ్మెల్యేలు గానీ ఎవరు స్పందించడం లేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం 27 వేల 360కోట్లు ఖర్చు చేసిన ఏ ఒక్క ఎకరాకు నీళ్ల ఇవ్వలేదని విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణ విషయంలో వారి అవగాహన రాహిత్యం ఎలా ఉందంటే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు మొదటి పంపు నిర్మాణాలు పూర్తికాకముందే చివరి పంపు నిర్మాణానికి టెండర్లు పిలవడం విడ్డూరమన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం బడ్జెట్లో పాలమూరు రంగారెడ్డి నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించి స్టేజి 1 స్టేజి 2 స్టేజి 3 ల ప్రకారం స్టేజీల వైజ్ గా పనులు చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. నార్లపూర్ నుంచి ఎదుల రిజర్వాయర్ వరకు 15 లక్షల క్యూసెక్కుల హార్డ్ రాక్ వచ్చిందని ఇందుకు సంబంధించి రూ. 450 కోట్ల రూపాయలు పెండింగ్లో పెట్టారని ఆయన తెలిపారు. నార్లాపూర్ ఏదుల, వట్టెం, కర్వేనా నిర్మాణాల పై రూ.6,868 కోట్లు ఖర్చు చేసి కేవలం కమిషన్లు దండుకున్నారే తప్ప రైతులకు ల్యాండ్ ఆక్వేవేషన్ డబ్బులు కూడా ఇవ్వలేదని ఆయన అన్నారు. అప్పటికి ఇప్పటికీ ఉన్న రేట్లకు పాలమూరు రంగారెడ్డి ప్రస్తుతం పూర్తి కావాలంటే ప్రస్తుత రేట్ల ప్రకారం దాదాపు రూ.65 వేల కోట్లు ఖర్చవుతుంది అని అన్నారు. పాలమూరు రంగారెడ్డి, కాళేశ్వరం నిర్మాణాలపై లక్షల కోట్లు ఖర్చు చేసిన ఒక్క ఎకరానికి నీళ్లు రాలేదన్నారు. నేటికీ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టుల ద్వారానే గొలుసుకట్టు నీటి ద్వారానే ఆయకట్టుకు నీరందుతుందన్నారు. రెండు కోట్ల 80 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండింది. ప్రాజెక్టులపై ఎలాంటి అవగాహన లేని నాయకులు నేడు ప్రజల మధ్యకు వెళ్లి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు. మొగోడివైతే మగతనం ఉంటే అని మాట్లాడే కేటీఆర్ నవంబర్ 30న ఒకసారి, ఏప్రిల్ లో మరోసారి రేవంత్ రెడ్డి మగతనం ఏంటో చూశాడని ఇంకా నమ్మకం లేకపోతే నేరుగా వస్తే మా ముఖ్యమంత్రి మగతనం ఏంటో చూయిస్తారని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. గ్రూప్ –1 అభ్యర్థుల పట్ల నిందారోపణలు చేసిన కేటీఆర్ పై వనపర్తి లోనే మొట్టమొదటిగా పోలీసులకు ఫిర్యాదు చేశామని అహర్నిశలు కష్టపడి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కుటుంబ సభ్యుల్లోనే దయ్యాల పార్టీ అంటూ చెల్లి ఒకపక్క చెబుతున్న బావా బామ్మర్దుల కు అర్థం కావడంలేదని ముందు మీ కుటుంబ కలహాలు తెంచుకొని ప్రజల ముందుకు రావాలని ఆయన సూచించారు.



## లక్ష్మీపల్లిలో వైభవంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు..



**దేవరకద్ర సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆవరణలో ముందస్తు బతుకమ్మ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు , స్థానిక మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి గౌరమ్మను భక్తి శ్రద్ధలతో పూజించారు.అనంతరం సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలతో అట్టహాసంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు బతు కమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు.తొమ్మిది రోజులపాటు ఆడపడుచులు వైభవంగా జరుపుకునే ఒక గొప్ప వేడుక బతుకమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత , ప్రాథమిక పాఠశాలల హెచ్ యం లు కెకె శ్రీనివాస్, ఎస్. కల్పన, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి , మురళీధర్, ఆత్ర ఖాద్రి, డి.శంకర్, కావాలి సుజాత, కమల్ రాజ్, మదన్, సిబ్బంది అహ్మద్ బిన్ ఇసాక్, వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ ముందు వంట వార్పు చేస్తూ నిరసన

దైలీ వెజ్ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

దైలీ వైజ్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్



**అచ్చంపేట సెప్టెంబర్ 20( ప్రజా జ్యోతి)** అచ్చంపేట పట్టణంలోని ఎస్టీ హాస్టల్స్ ఆశ్రమ పాఠశాల ముందు వంటావార్పు చేస్తూ శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ మాట్లాడుతూ.. గత తొమ్మిది రోజులుగా డైలీ వేజ్ వర్కర్స్ రాష్ట్రవ్యాప్తంగా 350 మంది నిరవధిక సమ్మె చేస్తుంటే ..కనీసం ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్య పరిష్కరించకుండా గత ఎనిమిది నెలల బకాయి వేతనాలు ఇప్పటివరకు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తుందని మా ఆవేదనను అర్థం చేసుకునే పరిస్థితి ప్రభుత్వానికి లేదని వారు ఆరోపించారు.. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము మంత్రి సీతక్క జోక్యం చేసుకొని సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు .దసరా పండుగ వస్తుంది 9 నెలల నుంచి జీతాలు లేక పండుగ కూడా చేసుకునే పరిస్థితి లేదని కుటుంబం పిల్లలు అందరు ఇంటికి వస్తే పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఉందని మా ఆవేదనను అర్థం చేసుకోవాలన్నారు. మా సమస్య పరిష్కారం చేయకపోతే మా పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జేఏసీ డైలీ వేజ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పర్వతాలు కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్ పద్మ బాలామణి రోజా తదితరులు ఉన్నారు

## ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవాలి

:మండల విద్యాధికారి సురేష్

**మల్దకల్ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి డివిజన్):** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు శనివారం జరిగిన తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల సమావేశం(పిటిఎం) నిర్వహించడమైనది.ఈ సందర్భంగా మండల విద్యాధికారి జి సురేష్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చినప్పుడే వారి నుంచి ఆశించిన ఫలితాలు వస్తాయని,కావున తల్లిదండ్రులు విద్యార్థి విద్యార్థినీ విద్యార్థులలో పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూసుకోవాలని సూచించారు.అదేవిధంగా ఇంటిదగ్గర విద్యార్థులు చదువుపై శ్రద్ధ కనబరిచేలా చదివించాలని,పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలకు క్రమం తప్పకుండా పంపాలని కోరారు.అదేవిధంగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని విద్యార్థులకు ఎటువంటి అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవాలని సూచించారు.పిల్లలు బడికి–పెద్దలు పనికి అనే నానుడిని పాటించాలని సూచించారు."స్టాప్ చైల్డ్ లేబర్"అనే నినాదం గల బ్యానర్ను





ప్రదర్శించి తల్లిదండ్రులకు పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,రాజేశ్వర్ రెడ్డి, భాస్కర్, జాకీర్ హుస్సేన్, పద్మ,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్స్ ను పర్మినెంట్ చేయాలి.

### వంట వార్పు చేస్తున్న కార్మికులు.

### బి శివ వర్మ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు.

**కొల్లాపూర్ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ మండల కేంద్రంలో ఎస్టీ బాలుర హాస్టల్ లో  వంట వార్పు చేయడం జరిగింది.  ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి శివ వర్మ మాట్లాడుతూ. గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్స్ లో పనిచేస్తున్నటువంటి వర్కర్లను పర్మినెంట్ చేయాలని మాట్లాడారు. జీవో నెంబర్ 64 ను నిలిపివేయాలని పాత పద్ధతిలోనే కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే ప్రభుత్వము చెల్లించాలని మాట్లాడుతూ, ఐదు సంవత్సరాలు దాటినంటి కార్మికులను సర్వీసున్న వారందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు. గత సమ్మె కాలం వేతనాలను కూడా చెల్లించాలి కొత్తగాపెరిగిన పనిభారానికి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలి. పూర్తి కాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు అమలు చేయాలి విద్యార్థులతో పాటు కార్మికులకు రెండు జతల యూనిఫామ్ మరియు ఐడి కార్డులు ఇవ్వాలి 12 నెలలకు వేతనాలు ఇవ్వాలి. దసరా సెలవులు సంక్రాంతి సెలవులు కూడా కలుపుకొని వేతనాలు చెల్లించాలి కార్మికులకు అందరికీ పది లక్షల ప్రమాదం భీమా వేతనంతో కూడిన వారాంతపు సెలవులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు అందరిని పర్మనెంట్ చేస్తామని  హామీలు ఇచ్చిందని ఎన్నికల అయిపోయిన అనంతరం కార్మికుల్ని పట్టించుకునే నాధుడు



కరువయ్యాడని చనిపోయిన వర్కర్స్ స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారి డిమాండ్ చేశారు, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ హాస్టల్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి వర్కర్ పోస్టులను భర్తీ చేసి విద్యార్థుల సమస్యల్ని పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల సిఐటియు ఆధ్వర్యంలో సమరసిర పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్ డైలీ వైస్ వర్కర్స్ సమస్యలు ఇప్పటికైనా ప్రభుత్వం జోక్యం చేసుకొని కార్మికుల్ని పెర్మనెంట్ చేసి కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని లేని ఎడల రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని నిర్వహిస్తామని వారి సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో .ఆవాజ్ జిల్లా కన్వీనర్  ఎండి సలీం యూనియన్ రాష్ట్ర నాయకులు .బి దామోదర్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, వర్కర్స్ యూనియన్ నాయకులు శారద మని బాలస్వామి, రమణమ్మ, పార్వతమ్మ, సాయికుమార్, శారదామని, ఉషమ్మ, రంగమ్మ, ఉసమ్మ, చెన్నమ్మ, లక్ష్మీ, చిట్టెమ్మ. తదితరులు పాల్గొన్నారు

# ఎంబిబిఎస్ సీట్ సాధించిన కె.ఉదయ్ కుమార్ ను ఘనంగా సన్మానించిన మల్దకల్ ఎస్సై నందీకర్





**గద్వాల జిల్లాసెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి డివిజన్):** మల్దకల్ మండలంలోని మేకల సోంపల్లి గ్రామానికి చెందిన కె.ఆంజనేయులు,కె.సుజాత దంపతుల తనయుడు కె.ఉదయ్ కుమార్ ప్రభుత్వ కోటాలో ఎంబీబీఎస్ సీటు సాధించిన శుభ సందర్భంగా విషయం తెలుసుకుని శనివారం సాయంత్రం మేకల సోంపల్లి గ్రామంలోని విద్యార్థి కె.ఉదయ్ కుమార్ వారి నివాసానికి చేరుకొని మల్దకల్ ఎస్సై.నందీకర్ శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించారు.ఈ సందర్భంగా ఎస్సై నందీకర్ మాట్లాడుతూ,విద్యార్థి కె. ఉదయ్ కుమార్ తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకొని, సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదువుకొని నీట్ పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ కోటాలో ఎంబీబీఎస్ సీటు సాధించడం అభినందనీయమని అన్నారు.విద్యార్థి కె.ఉదయ్ కుమార్ భవిష్యత్తులో పేద ప్రజలకు వైద్యం అందించేందుకు సామాజిక స్పృహ కలిగి ఉండాలని అన్నారు.సమాజంలోని విద్యార్థిని, విద్యార్థులు అందరూ కూడా కె.ఉదయ్ కుమార్ ను ఆదర్శంగా తీసుకొని ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థి కె.ఉదయ్ కుమార్ ఇంటికి ఎస్సై.నందీకర్ చేరుకొని సన్మానించడం పట్ల కృతజ్ఞత భావంతో విద్యార్థి తల్లిదండ్రులు కె.అంజనేయులు,కె.సుజాత కలిసి ఎస్సై.నందీకర్ ను శాలువతో సన్మానించి పూలబొకేను అందజేశారు.ఈ కార్యక్రమంలో మల్దకల్ పోలీసులు సుధాకర్, యుగేందర్ రెడ్డి,హెూమ్ గార్డ్ శ్రీను,డీలర్ చంద్రశేఖర్ రెడ్డి,మేకల సోంపల్లి యూత్ అంజి,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం



**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** వనపర్తి జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం అంగన్వాడీ టీచర్స్ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. సామ్ మామ్ పిల్లలకు చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ డాక్టర్స్ తో ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ జ్యోతి మాట్లాడుతూ మహిళలు, పిల్లలకు స్థానికంగా లభించే ఆహార పదార్థాల్లో పౌష్టికాహారం ఎందులో ఉంటాయి, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల జరిగే లాభాలు ఏంటి, పౌష్టికాహారం తీసుకోకపోవడం వల్ల గర్భిణీలు, పిల్లలు, మహిళల పై ఎలాంటి దుష్ప్రభావాలు పడతాయనే విషయాలపై అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపెర్వైజర్ జ్యోతి, అంగన్వాడి టీచర్లు రామచంద్రమ్మ, విద్యులత, సులోచన, పద్మ, ఈశ్వరమ్మా, శ్రీవాణి, ఆశ కార్యకర్తలు, చిన్నారుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## మెడిసిన్ లో మెరిసిన కల్వకుర్తి ఆణిముత్యం



**కల్వకుర్తి,సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** కల్వకుర్తి పట్టణానికి చెందిన పోలా లక్ష్మి మేఘన ఇటీవల విడుదలైన నీట్ పరీక్షలో 123 క్యాటగిరి తో 1207 ర్యాంకు సాధించింది. పరీక్షలో సత్తా చాటింది. నిన్న నిర్వహించిన మెడికల్ కౌన్సి లింగ్లో వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించి ఉత్తమ ప్రతిభ చాటుకుంది. కల్వకుర్తి పట్టణానికి చెందిన పోలా శ్రీధర్ లావణ్య దంపతుల కుమార్తె లక్ష్మీ మేఘన. తమ కుమార్తె ఎంబిబిఎస్ సీటు సాధించడంతో తల్లిదండ్రులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. లక్ష్మీ మేఘనను కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులతో పాటు పలువురు అభినందించారు.

## కళాకారులకు డప్పుల అందజేత...

### కాయితి యాదవ రెడ్డి...



**వెల్దండ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 20:** వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో శనివారం కాయితి యాదవ రెడ్డి కళాకారులకు వారి సొంత ఖర్చులతో 15 డప్పులను అందజేశారు. అదే విధంగా ఆసుపత్రిలో చికిత్స పొంది మృతి చెందిన పోలే చంద్రయ్య కుటుంబానికి ముఖ్య మంత్రి సహాయనిధి ద్వార మంజూరైన 60 వేల రూపాయల చెక్కు ను అతని భార్య గోపమ్మకు యాదవ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా యాదవ రెడ్డి మాట్లాడుతూ, పెద్దాపూర్ గ్రామ ప్రజలకు ఎల్ల ప్పుడూ అండగా ఉంటానని, కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా పని చేస్తానని అన్నారు. పుట్టిన గ్రామానికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తానని అన్నారు. గ్రామ అభి వృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తనతో కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో గ్రామస్తులు సుధాకర్ రెడ్డి, పోలే రాజు, రమేష్ నాయక్, కొప్పు కృష్ణయ్య, పోలే హరి కృష్ణ, కటికే సహదేవ్, పాప య్య, పోలే వినోద్, పోలే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో అప్పులు తెచ్చిన నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్న గ్రామ కార్యదర్శులు.

**అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే దారుణ పరిస్థితులు ఉన్నాయి.**

**కొల్లాపూర్ సెప్టెంబర్ 20.(ప్రజా జ్యోతి ).** కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా ప్రతినిధులతో భారతీయ జనతా పార్టీ కొల్లాపూర్ మండల అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ. గ్రామాలలో సర్పంచులు ఉంటే కార్యదర్శులకు బాధలు ఉండవని గ్రామాలలో పలు సమస్యలు అన్ని గ్రామ కార్యదర్శి పైన ఉండడం చాలా బాధాకరమన్నారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పారిశుద్ధం పనులు చేసే గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కార్మికులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించని కాంగ్రెస్ పాలకుల చేత కాని అసమర్థత పాలన వలన గ్రామాలలో పలు సమస్యలు నెల కొని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు అని ఆయన అన్నారు. పారిశుధ్యం పనులు చేసే గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు లేక హిందువులకు పెద్ద పండుగ అయిన పెత్త రమాస ను కార్మికులు సంతోషం గా చేసుకొనలేక పోయారు అని ఆయన అన్నారు. త్వరలో వచ్చే దసరా పండుగ నైనా గ్రామ పంచాయతీ కార్మికులు సంతోషం గా చేసు కొనేందుకు పెండింగ్ లో ఉన్న వేతనాలను గ్రామ పంచాయతీ కార్మికులకు చెల్లించి గ్రామ పంచాయతీ కార్మికులకు మేలు చేయాలని ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం లో ప్రస్తుతం కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలన కన్నా గతం లో ఉన్న ప్రభుత్వమే నయము గా ఉన్నదని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ పాలన తీరులను ప్రజలు ఈసడించు కుంటున్నారని నారాయణ అన్నారు. గతం లో తెలంగాణ రాష్ట్రం లో అధికారం లో ఉన్న బి ఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం 60, 70 ఎకరాలు ఉన్న రైతులకు కూడా ఏక మొత్తం లో రైతుబంధు నిధులు ఇచ్చేందని, కానీ నేటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మూడు ఎకరాలకు, పది ఎకరాలకు ఇలా అంచ లంచెలుగా కొసరి కొసరి రైతుబంధు నిధులు విడుదల చేస్తుందని ఆయన విమర్శిస్తూ, మిగతా ఎకరాల భూములకు చెల్లించాల్సిన రైతుబంధు నిధులు ఎక్కడికి పోతున్నాయి..? ఎవరికి చేరుతున్నాయని నారాయణ కాంగ్రెస్ పార్టీ పాలకులను ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నేతలు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కావడం లేదని, ఒక్క ఆర్టీసీ బస్సు ప్రయాణ హామీ ఒక్కటే అమలు అవుతున్నదని ఇచ్చిన హామీలను అమలు చేయలేని అసమర్థత పాలన కాంగ్రెస్ పార్టీ ది స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించలేని కాంగ్రెస్ పార్టీ అసమర్థత పాలన వలన గ్రామాలలో పరిపాలన అనేది పడకేసిందని గ్రామాలలో పారిశుధ్య పనులు ఇతర అభివృద్ధి పనులు చేయడానికి గ్రామ కార్యదర్శి ప్రైవేటు వ్యక్తుల నుండి, సంస్థల నుండి అప్పులు తీసుకొని వచ్చి పనులు చేయిస్తున్నారని ఆ పనులకు చెల్లించాల్సిన డబ్బులను కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చెల్లించ కుండా నిర్లక్ష్యం చేస్తున్న మూలము గా గ్రామాలలో అప్పులు తెచ్చిన నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్న గ్రామ కార్యదర్శులు అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకునే దారుణ పరిస్థితులు పరిపాలన చేతకాని



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలకుల వలన నేడు ఏర్పడుతున్నాయని ఆయన విమర్శించారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకుండా గ్రామ పంచాయతీ లలో అభివృద్ధి పారిశుధ్య పనులు కుంటూ పడిపోతున్న విషయాలను న్యాయస్థానాలు గుర్తించి స్థానిక సంస్థల కు ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయస్థానాలు ఎన్ని మొట్టి కాయలు వేసినా అవన్నీ దొన్న పోతూ మీద పడిన వాన చినుకుళ్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదని కేతురి నారాయణ కాంగ్రెస్ పార్టీ పాలన తీరులను విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ అంటూ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు హడావుడి చేస్తున్నారే తప్ప క్షేత్రస్థాయిలో అర్హులైన నిరుపేదలకు ఇండ్లను మంజూరు చేయడం లేదని కాంగ్రెస్ పార్టీ భజనపరులకే పార్టీ ప్రజాప్రతినిధులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం గా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నారని ఆయన విమర్శించారు. యూరియా కొరకు రైతన్నలు రోడ్లపైకెక్కి అరిగోసలు పడుతున్నా కాంగ్రెస్ పార్టీ పాలకులకు రైతులకు సకాలం లో అంది వాల్సిన అంత యూరియా ను సరఫరా చేయకుండా రైతులను నానా కష్టాలు పెడుతున్నారని ఆయన విమర్శించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ లేదు, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించుటకు జాబు క్యాలెండర్ను ప్రకటించడం లేదు, ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్లు లేవు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని ఇవ్వడం లేదు, వయస్సు మీద పడిన వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు ఆసరా పింఛన్ల మంజూరు లేదు ఇలా ఒక్కటేమిటి ఎన్నెన్నో సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ పార్టీ పాలకులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించు కోవడం లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలకులు తమ తమ పదవులను కాపాడుకునేందుకే పాకులాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను కష్టాలలో కన్నీళ్లలో, వరద నీటిలో ముంచి తేల్చు తున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలను నిరుద్యోగులను రైతులను ఇలా కలకాలం కాంగ్రెస్ పార్టీ చేతకాని పరిపాలనతో మభ్యపెట్టలేదని, కనీస సౌకర్యాలు కల్పించలేని ప్రభుత్వ అసమర్థత పాలనకు అసహనానికి ఆందోళనలకు గురైన తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఏదో ఒక రోజు పాలకులకు ఎదురు తిరిగి కాంగ్రెస్ పార్టీ పాలకులకు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లో ఉన్నాయని భారతీయ జనతా పార్టీ బు కొల్లాపూర్ మండల అధ్యక్షులు కేతూరి నారాయణ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ను పాలకులను హెచ్చరించారు.

## నిరు పేదలకు అండగా సీఎంఆర్ఎఫ్ పథకం..

**చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి..**

**వెల్దండ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 20:** నిరుపేదల వైద్యం ఖర్చులకు సీఎంఆర్ఎఫ్ పథకం ఆర్థికంగా అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో గంటల రమేష్ ముదిరాజ్ 40 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను శనివారం ఎమ్మెల్యే బాధితులకు అందజేశారు. అలాగే వెల్దండ మండలం, పెద్దాపూర్ గ్రామానికి చెందిన గంగాపురం ఎల్లమ్మకు 16 వేలు, పబ్బు కల్పనకు 22,500 రూపాయల చెక్కులను కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదల వైద్యానికి సీఎంఆర్ఎఫ్ పథకం భరోసా కల్పిస్తూ వారిని ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్ ,శివ, సమీర్,



రాజు, గుద్దటి లక్ష్మారెడ్డి, వరికుప్పల ఆంజనేయులు, నెంట శీను, గంగాపురం లక్ష్మీనారాయణ, కుమ్మగోని పాండయ్య గౌడ్, గంగాపురం శ్రీను, అంజయ్య, మాధవులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన గిరిజన విద్యార్థి బానవత్ లావణ్య.

**వెల్దండ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 20 :** మండల పరిధిలోని కల్యానవాగు తండాకు చెందిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాణావత్ శంకర్ నాయక్ శారదల కుమార్తె లావణ్య ములుగు జిల్లా ఆర్ వి ఎం మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ లో సీటు సాధించారు. ఎంబిబిఎస్ సీటు సాధించిన లావణ్యను గ్రామస్తులు మండల వాసులు అభినందించారు.



## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వినతి పత్రం

**– అఖిల భారతీయ విద్యార్థి పరిషత్...**

**వెల్దండ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 20:** ఏబీవీపీ వెల్దండ శాఖ ఆధ్వర్యంలో వెల్దండ బాలురు వసతి గృహం శిధిలావస్థలో ఉన్నది. ఈ కారణంగా వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. కావున వెంటనే నూతన భవనాన్ని నిర్మించాలి మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల చుట్టూ ప్రహరీ గోడను ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి గారికి వెల్దండ మండల కన్వీనర్ రేణుగుంట్ల శ్రీకాంత్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ శివ చరణ్, హరీష్ పాల్గొన్నారు



## తెలంగాణ ఉద్యమ గళం సాయిచంద్ .

**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్**

**కల్వకుర్తిలో సాయి చందు కి ఘన నివాళి..**

**కల్వకుర్తి సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన ఉద్యమ గాయకుడు సాయిచంద్ వేద అని దుందుభి కళాకారుడు సింగం విజయ్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని వై ఆర్ ఆర్ కాంప్లెక్స్ లో వేద సాయిచంద్ జయంతి వేడుకలు నిర్వహించారు. మాజీ మార్కెట్ ఛైర్మన్ సింగం విజయ్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ మాజీ చైర్మన్ ఎడమ సత్యం,కాటన్ మిల్ అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ గోవర్ధన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాలయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ సాయిచంద్ తెలంగాణ ఉద్యమ గలమని అన్నారు. తన పాట మాటతో యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని స్వరాష్ట్ర కాన్సర్ వైపు నడిపిన గొప్ప కవి గాయకుడు సాయిచంద్ అని ఈ సందర్భంగా పేర్కొన్నారు.సమాజంలో సమానత్వం, మానవీయ విలువలు పెంపొందించడంలో సాయిచంద్ పాటల ప్రాధాన్యతను పలువురు వక్తలు గుర్తుచేశారు. ఆయన గళం ఉద్యమానికి శక్తినిచ్చిందను అన్నారు.కార్యక్రమంలో. బావండ్ల మధు, ఎముక జంగయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కళాకారులు బొజ్జన్న, రమేష్, మల్లేష్ తో పాటు స్థానిక నాయకులు మార్చాల మల్లేష్, సురేష్ గౌడ్, రామకృష్ణ, తాహెర్ అలీ, గోరెటి శ్రీను తదితరులు కూడా హాజరయ్యారు.



# మెడిసిన్ లో సీటు సాధించిన కుడికిల్ల గ్రామ దళిత విద్యార్థిని బచ్చల కూర అరుంధతి.

**కొల్లాపూర్, సెప్టెంబర్ 20.(ప్రజా జ్యోతి)** కొల్లాపూర్ మండల పరిధిలోని కుడికిల్ల గ్రామ నివాసి దళిత విద్యార్థిని బచ్చలకూర అరుంధతి కాలోజీ నారాయణ వైద్య విద్య యూనివర్సిటీ ప్రకటించిన మెడికల్ సీట్ల ఫలితాలలో సీటు సాధించడం జరిగింది. బచ్చల కూర అరుంధతి కి నీట్ లో 410 మార్కులు రాగా ఆమె కు సోషల్ స్టేటస్ ఎస్సీ2 వర్గానికి చెందిన స్టేట్ ర్యాంకు 3928 ,సీటు రావడం తో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లోని గవర్నమెంట్ మెడికల్ కాలేజీ లో సీటు రావడం జరిగినది. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ కొల్లాపూర్ తాలూకా కార్యదర్శి బచ్చలకూర కురుమయ్య కూతురు అరుంధతి కి మెడికల్ సీటు రావడం తెలుసు కున్న టీ డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటి కొండ కృష్ణ, నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు యస్.పి.మల్లికార్జున సాగర్, కొల్లాపూర్ మండల అధ్యక్షులు జలకము మద్దిలేటి , సి.పి. నాయుడు తదితరులు శనివారం రోజు కుడికిల్ల గ్రామం వెళ్ళి మెడికల్ సీటు సాధించిన బచ్చలకూర అరుంధతి కి శాలువా కప్పి సన్మానించారు.



కుడికిల్ల గ్రామం లో ప్ర ప్రథమము గా మెడికల్ సీటు ను సాధించిన దళిత విద్యార్థిని అరుంధతి కి వారు అభినందనలు తెలియజేస్తూ ముందు ముందు మరిన్ని విజయాలు సాధించాలని వైద్యురాలి గా కొల్లాపూర్ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాలని టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు అరుంధతి ని ఆల్ ది బెస్ట్ అంటూ దీవించారు.

# శ్రీ అక్షర గ్రామర్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

**మహమ్మదాబాద్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** దేశాయిపల్లి ఎక్స్ రోడ్డు లో గల శ్రీ అక్షర గ్రామర్ స్కూల్లో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రహ్లాద్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వ ప్రతీక సంస్కృతీ, సంప్రదాయాలకు అద్దంపట్టేది బతుకమ్మ పండగ అని అన్నారు. దసరా పండుగకు ముందు వచ్చే అమావాస్య నుంచి ప్రారంభమయ్యే బతుకమ్మ వేడుకలను పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఒక్కచోట చేరి రంగురంగుల పూలతో బతుకమ్మలను ముస్తాబు చేసి సంప్రదాయ రీతిలో వేడుకలను జరుపుకోవడం వలన విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయం పండుగల యొక్క ప్రాధాన్యత తెలుస్తుందని అన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులతొ కలిసి బతుకమ్మ సంబరాల్లో పాల్గొని చిన్నారి విద్యార్థిని విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. వారితో కలిసి ఉత్సాహంగా గడుపుతూ బతుకమ్మ సంబురాల్లో భాగస్వామ్యులు కావడంతో కోలాహాల వాతావర ణం కనిపించింది. చిన్నారులు తమచిట్టి చేతులతో బతుకమ్మలను



తీసుకురాగా.. తీరొక్క పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను మధ్యలో ఉంచి ప్రత్యేక పూజల కోలాటాలు, నృత్యాలు చేసి సంబురంగా ఆడిపాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజు ,సువర్ణ ప్రవళిక, నాగలక్ష్మి కృష్ణమ్మ ,మనీషా, కవిత ,షాజిదా, అస్మిత విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్దకల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**మల్దకల్ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి డివిజన్):**తెలంగాణా రాష్ట్రంలో భాద్రపదమాస అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకునే బతుకమ్మ' పండుగను నేడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకోవడం అయినది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సురేష్ గారు మాట్లాడుతూ,తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారని,ఈ బతుకమ్మ (గౌరి) పండుగ లేదా సద్దుల పండుగ దసరాకి రెండు రోజుల ముందు వస్తుందని తెలిపారు. తెలంగాణకే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ అని, ఇది పూల పండుగ ,అడవిలో సహజ సిద్ధంగా లభించే పూలను తీసుకొచ్చి అందంగా పేర్చిన బతుకమ్మలను మధ్యలో పెట్టి వాటి చుట్టూ మహిళలు పాటలు పాడుతారు అని తెలిపారు. దసరా నవరాత్రుల వేళ తొమ్మిది రోజుల పాటు తీరొక్క పూవులతో బతుకమ్మలను పేర్చి ఆడిపాడుతారని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు, తల్లిదండ్రులకు దసరా పండుగ మరియు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సురేష్, ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి,భాస్కర్, శు భ,సుజాత,వరలక్ష్మి,జ్యోతి,జాకీర్ హుస్సేన్, ప్రదీప్, ప్రశాంతి,





బలరాం, మనెమ్మ, లోకేశ్వరి,నాగేశ్వరరావు,సుహాసిని ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ మన తెలంగాణ సంస్కృతి

-డీఈఓ రమేష్ కుమార్





**నాగర్ కర్నూల్ (టౌన్) : సెప్టెంబర్ 20ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారుచేసి లయబద్ధంగా బతుకమ్మను సాంప్రదాయ పద్ధతిలో ఆడి అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ హాజరై మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది తెలంగాణలో ముఖ్యమైన పండుగని,తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ పండగ అని, మహిళలు పూలతో జరుపుకునే ప్రత్యేకమైన ఏకైక పండుగ బతుకమ్మ పండుగ అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఫాతిమా రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజినపల్లిలో ఎక్సయిజ్ అధికారుల ధాడులు




**నాగర్ కర్నూల్ (టౌన్) :సెప్టెంబర్ 20ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం అల్లీపూర్ గ్రామంలో శనివారం ఎక్సైజ్ పోలీసులు అల్ప్రాజోలం పట్టుకున్నారు. గ్రామానికి చెందిన మహేష్ అనే వ్యక్తి వద్ద భారీగా అల్ప్రాజోలం ఉందన్న పక్కా సమాచారంతో నాగర్ కర్నూల్ ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. కల్లులో మత్తు కోసం కలిపే అల్ఫోజోలం లభించడం బిజినపల్లి మండలంలో మరోసారి కలకలం రేపింది పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.